# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గురువారం18 ఏప్రిల్ 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# త్రిముఖ పోటీలో విజేత ఎవరూ......!

-ఉదయగిరి నియోజకవర్గంలో అంతు చిక్కని ప్రజల నాడి.
-పోటా పోటీగా ప్రచారాలు.
-పార్టీ కండువాలు మారుస్తున్ననేతలు
-దూసుకుపోతున్న కాంగ్రెస్


సోము. అనిల్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి )


మేకపాటి. రాజగోపాల్ రెడ్డి (వైస్సార్సీపీ పార్టీ అభ్యర్థి )


కాకర్ల. సురేష్ కుమార్ (తెలుగుదేశం పార్టీ అభ్యర్థి )

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )** నెల్లూరు జిల్లా లోని ఉదయగిరి నియోజకవర్గం లో ఓటర్ల నాడి అంతుచిక్కడం లేదు. ఎన్నికలు సమీపిస్తున్న సమయం లో ఫ్యాన్, హస్తం, సైకిల్ గుర్తుల ప్రచారాలు హోరా హోరీ గా జరుగుతున్నాయి. ఉదయగిరి నియోజకవర్గం లో వైస్సార్సీపీ పార్టీ అభ్యర్థి గా మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా సోము అనిల్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా కాకర్ల సురేష్ లను అభ్యర్థులు గా ఆ పార్టీ అధినేత లు ప్రకటించారు. కానీ నియోజకవర్గం కి అభ్యర్థులు ముగ్గరు ఎన్నికలకు కొత్త వారు కావడం విశేషం. నియోజకవర్గం లో ఉదయగిరి, సీతారామాపురం, వింజమూరు, కలిగిరి, కొండాపురం, వరికుంటపాడు, జలదంకి, దుత్తలూరు మండలాలు ఉన్నాయి.తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ గత మూడు సంవత్సరాలనుండి ప్రజలకు తన ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మధ్య నిలిచి తెలుగుదేశం పార్టీ టికెట్ తెచ్చుకొన్న విషయం తెలిసిందే. కాకర్ల ను తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి గా ప్రకటించడం తో తానే గెలుస్తానంటూ ప్రచారం లో ముమ్మరంగా తిరుగుతున్నారు. కానీ కాకర్ల కు మాజీ శాసన సభ్యులు బొల్లినేని రామారావు, శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి,ల యొక్క సహాయ సహకారాలు పూర్తి గా అందకపోవడం తో పాటు కాకర్ల సురేష్ సొంత వర్గం నాయకులు మాత్రం వలసలు వచ్చిన వారు ప్రజాప్రతినిధులు అని కూడా చూడకుండా అవమానపరుస్తుండడం తో ఉదయగిరి నియోజకవర్గం లో భారీ ఎదురుదెబ్బ తగులుతుందని ప్రజలు భావిస్తున్నారు. బొల్లినేని మాత్రం ప్రచారాలలో పాల్గొనకుండా హైదరాబాద్ లో నే ఉండడం తో ఆయన వర్గం కాకర్ల ప్రచారంలో అంటిముట్టనట్లు ఉంటున్నారు.ఇక మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాత్రం ప్రచారం లో పూర్తి గా భాద్యతలు తీసుకొని ప్రచారం చేస్తే తన అన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి బాధపడడమే కాకుండా ఓటమి చెందుతాడేమోనని ఓ పక్క ఆలోచిస్తూ మరో పక్క తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే ప్రచారం చేయని విషయాన్నీ తెలుగుదేశం పార్టీ అధినేత దృష్టికి వెళ్ళితే తనకు ఏ పదవి ఇవ్వరేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇక జలదంకి మండలం విషయానికి వస్తే పార్టీ అధినేత చంద్రబాబు వంటేరు వేణుగోపాల్ రెడ్డి కి చెప్పిన గట్టిగా కాకర్ల కు సపోర్ట్ చేస్తూ ప్రచారం లో పాల్గొన్నా కూడా ఆ ఒక్క మండలం తోనే కాకర్ల గెలుపు సాధ్యం కాదని ప్రజలు ఆలోచిస్తున్నారు. అంతేకాకుండా వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విషయానికి వస్తే అభ్యర్థి కొత్తవారు అయినా తనకు జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు తనకు శ్రీరామ రక్ష గా మార్చుకొని నియోజకవర్గం లో ఉన్నా బంధుత్వాన్ని, పార్టీ కార్యకర్తలను కలుపుకొని గెలుపే తమ ద్యేయం గా ప్రచారం లో దూసుకుపోతున్నా కూడా రాజగోపాల్ రెడ్డి కి నాయకత్వలక్షణాలు లేవని, తను వ్యాపారాలు చేసుకొనేవారని తను గెలిస్తే ప్రజలకు ఏమి చేయలేకపోవడం తో పాటు వయస్సు కూడా మీద పడిందని ఓ పక్క ప్రజలు ఆలోచిస్తూనే, మరో పక్క మాత్రం జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన వారు మాత్రం అభ్యర్థి విషయం లో గుసగుసలాట పడుతున్నారు. ఇంక కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గం లోని కలిగిరి తన సొంత మండలం కావడం విశేషం. తన సొంత మండలం తో పాటు వింజమూరు, కొండాపురం, జలదంకి, ఉదయగిరి మండలాల్లో కూడా బంధుత్వం, స్నేహితులు మద్దత్తు కూడా నియోజకవర్గం లో పూర్తిగా ఉంది. అంతేకాకుండా అనిల్ కుమార్ రెడ్డి కి నియోజకవర్గం లో గతం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి దివంగత నేత వై. ఎస్. రాజశేఖరరెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికి కూడా మారుమూల గ్రామాలలో రాజశేఖరరెడ్డి తో పాటు ఇందిరమ్మ ప్రభుత్వాన్ని గుర్తు చేసుకొంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము. అనిల్ కుమార్ రెడ్డి కి ప్రజలు ఏ గ్రామానికి వెళ్లినా కూడా బ్రాహ్మరధం పడుతూ, పూల వర్షం కురిపిస్తూ, కాంగ్రెస్ పార్టీ లోకి ప్రతి గ్రామం నుంచి వలసలు వస్తున్నారు.మెట్ట ప్రాంతం అయినా ఉదయగిరి నియోజక వర్గానికి ఆనాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖరరెడ్డి చేసిన మంచి పనులను ఇప్పటికీ గుర్తు చేసుకొంటూ ప్రజలు జీవనం సాగిస్తున్నట్లు ఈ ఎన్నికల విషయాలు గురించి గ్రామాలలో చర్చించుకుంటున్న ప్రతిచోటా కూడా కాంగ్రెస్ పార్టీ గురించే గొప్పగా చెప్పుకుంటున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి ఉదయగిరి నియోజకవర్గం లో నిలిచే త్రిముఖ పోటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినా సోము అనిల్ కుమార్ రెడ్డి కే ఓట్లు వేసి గెలిపించుకొన్నాట్లయితే తమ నియోజకవర్గం కి మేలు జరుగుతుందని నియోజకవర్గం ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నేటి నుంచి నామినేషన్ లు ప్రారంభం కావడం తో పార్టీ ల అభ్యర్థులు ప్రజల ఆశీస్సులు పొందేందుకు పలురకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ప్రజల తీర్పు ఎలా ఉంటుందో పార్టీ నాయకులకు అంతుచిక్కడం లేదు. ఈ సారి ఎన్నికలలో ఎవరు గెలిచినా కూడా స్వల్ప మెజారిటీ మాత్రమే ఉంటుందని ప్రజలు చర్చించుకొంటున్నారు.

## నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**- అన్ని ఆర్వో కార్యాలయాల్లో ఏర్పాట్లు పూర్తి**
**- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్**



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫారం-1 ఎన్నికల నోటిఫికేషన్ ను ఆర్వోలు గురువారం ఉదయం 11 గంటల్లోపు జారీ చేస్తారు. నిర్ణీత కార్యాలయాల్లో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థులు నామినేషన్ తో పాటు అఫిడవిట్ ను సమగ్రంగా సమర్పించాలి. రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు ఒరిజినల్ ఫారం-బితో పాటు, ఫారం-ఎ కూడా ఇంక్ సైన్డ్ కాఫీ సమర్పించాలి. పార్లమెంటుకు పోటీ చేసే జనరల్ అభ్యర్థులు నామినేషన్ తో పాటు రూ.25 వేలు నగదు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసే జనరల్ అభ్యర్థులు నామినేషన్ తో

మిగతా 2లో

## అభివృద్ధికి ఆకాంక్ష...అవినీతికి దూరం

**-తనను ఆశీర్వదించేందుకు వచ్చిన క్రైస్తవ సోదరులకు పత్యేక ధన్యవాదాలు - ఆదాల ప్రభాకర్ రెడ్డి**
**- సీపీఆర్ కళ్యాణమండపంలో నెల్లూరు రూరల్ క్రైస్తవ సంఘకాపరుల ఆత్మీయ సదస్సు**


2లో...

## పేదవాడి ముసుగు తో వస్తున్న పెద్ద పెత్తందారుడు జగన్



**పెత్తందారులు ఎవరో...పేదవారు ఎవరో మే 13 న ప్రజలే తేల్చుతారు**
**హత్యలు, దాడులు, కబ్జాలు, అరాచకాలలో మొనగాడు**
**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పై జరిగిన దాడులలో ఆల్ టైమ్ రికార్డు జగన్ ప్రభుత్వం దే**
**ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీల పథకాలను రద్దు చేసిన దుర్మార్గుడు**
**దోపిడీకి చిరునామాగా వైసీపీ ప్రభుత్వం**
**టిడిపి నేత కన్ను పోతే పొరబాటు.... జగన్ కు రాయి తగిలితే హత్యా ప్రయత్నమా ..?**
**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర**

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** పేదవాడి ముసుగుతో వస్తున్న పెద్ద పెత్తందారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని టిడిపి జాతీయ

మిగతా 8లో

## ప్రజలు కోరుకునే పరిపాలనే సాగిస్తాం...

**- 2024లో విజయం టీడీపీదే**
**- విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు**
**- మే 13న సైకిల్ గుర్తుకి ఓటేసి...నన్ను, వీపీఆర్‌లను గెలిపించాలని అభ్యర్థన**
**- ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**
**- 51,52 డివిజన్ల టీడీపీ మినీ ర్యాలీ అదుర్స్**


8లో...

## నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలి

**గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి**


2లో...

# నెల్లూరు నియోజకవర్గం

## అభివృద్ధికి ఆకాంక్ష...అవినీతికి దూరం

**నెల్లూరు (మేజర్ న్యూస్)** తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో అన్ని వేళల అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించి ప్రజలతో మమేకమై పనిచేయడం జరిగిందని, ఎప్పుడు కూడా అవినీతి కార్యక్రమాలకు చాలా దూరంగా ఉన్నానని నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రజల సంక్షేమం, వారి శాంతియుత జీవితాన్ని మాత్రమే కోరుకున్నానని, ఏ రోజు కూడా వివాదాలు, దౌర్జన్యాలు, రౌడీయిజం, అక్రమాలు, కబ్జాలు, గొడవలు సృష్టించడం వంటి అసాంఘిక అశాంతి కార్యక్రమాలను తాను ప్రోత్సహించలేదని ఆత్మీయ సమావేశానికి హాజరైన క్రైస్తవ సోదరులను ఉద్దేశించి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారులి. రానున్న ఎన్నికల్లో ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమాభివృద్ధి, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తాను ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి విజ్ఞతతో మంచి నిర్ణయాన్ని తీసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా, నెల్లూరు రూరల్ నుంచి పోటీ చేస్తున్న తనకు, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డికి ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు అందించి మంచి మెజారిటీతో గెలిపించాలని ఆత్మీయ సదస్సుకు హాజరైన క్రైస్తవ సోదరులకు తెలియజేశారు. ఇంత పెద్ద సంఖ్యలో ఆత్మీయ సమావేశానికి హాజరై తనను ప్రభువైన యేసుక్రీస్తు నామములో ఆశీర్వదించిన ప్రతి ఒక్క క్రైస్తవ సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నెల్లూరు మాగుంట లే-ఔట్ లోని పిచ్చిరెడ్డి కళ్యాణమండపంలో బుధవారం నిర్వహించిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం సంఘకాపరుల ఆత్మీయ సదస్సు 2024 కార్యక్రమానికి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని క్రైస్తవ సంఘ కాపరులు వేలాదిగా పాల్గొన్నారు. ముందుగా క్రైస్తవ మత పెద్దలు ప్రార్థన కార్యక్రమంతో ప్రారంభ ఉపన్యాసంను ప్రారంభించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించాలని ప్రభువు పేరిట ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు వరల్డ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని యేసుతో ప్రార్థన ద్వారా ఆశీర్వచనాలు అందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని సంఘ కాపరుల ఆత్మీయ సదస్సుకు తనను ఆహ్వానించి, ఏసుక్రీస్తు ద్వారా ఆశీర్వచనాలు అందించిన ప్రతి ఒక్క క్రైస్తవ సోదరులకు, సోదరీమణులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే క్రైస్తవ సోదరులకు అన్నివిధాల అన్నివేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యక్రమానికి హాజరైన క్రైస్తవ సోదరులకు హామీ ఇచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం సంఘకాపరుల ఆత్మీయ సదస్సు కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు ఫాదర్ రాజారత్నం, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, పాస్టర్ జోసెఫ్, ఎలీషా కుమార్, తాళ్లూరు సురేష్ బాబు, దాసరి రాజేష్ బాబు, షాలిని, కళ్యాణ్ కుమార్, హనోక్ కుమార్, స్వర్ణ జీవన్ ప్రసాద్, బెల్లంకొండ వెంకయ్య, స్థానిక కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి లంకా రామశివారెడ్డి, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, జెసిఎస్ అధ్యక్షులు మొయిళ్ళ సురేష్ రెడ్డి, బద్దేపూడి రవీంద్ర, ఉదయగిరి నరసింహులు గౌడ్, కల్లూరు లక్ష్మీరెడ్డి, కార్పొరేటర్ జానా నాగరాజ్, ఏఎం సి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, షేక్ ఖాజావలి, జిమ్ వంశీ, మైపాడు అల్లా బక్షు, శశిధర్ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోనే క్రైస్తవ సోదరులు, బిషప్స్ ఫాదర్స్ సిస్టర్స్,పాస్టర్లు, వైఎస్ఆర్పిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

పాటు రూ.10 వేలు నగదు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. నామినేషన్ వేసే ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం చెల్లిస్తే సరి పోతుంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. 21న పబ్లిక్ హాలిడే కావడంతో నామినేషన్లు స్వీకరించబడవు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు వీడియోగ్రఫీతో పాటు సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేశారు. 18 నుంచి 25 వరకు నామినేషన్ ప్రక్రియ జరగనుంది. 26న స్క్రూటీని జరుగుతుంది. 29వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు.అదే రోజు 3 గంటల తరువాత అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించి, కేటగిరీల వారీగా విభజించి అభ్యర్థుల తుది జాబితా రూపొందిస్తారు. నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడులో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు.

**అభ్యర్థులు నిబంధనలు పాటిస్తూ నామినేషన్లు దాఖలు చేయాలి : కలెక్టర్**నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు భారత ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటిస్తూ నామినేషన్ పత్రాలను దాఖలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ సూచించారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఆర్వో కార్యాలయం గేటు నుంచి 100 మీటర్ల అవతల వరకు మాత్రమే వాహనాలను అనుమతి వుంటుందని, అక్కడ నుండి గేట్ వరకు 100 మూడు వాహనాలకు అనుమతి వుంటుందని, గేటు నుంచి అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి వుంటుందని కలెక్టర్ చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలకు నూతన నామినేషన్ పత్రాలను అందజేశామని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. నామినేషన్‌లో ఎటువంటి ఖాళీలు వుండకూడదన్నారు. ఫామ్-ఎ, ఫామ్-బి పత్రాలను ఇంకుతో మాత్రమే సంతకం చేసి అందించాలన్నారు. లేటెస్ట్ అఫిడవిడ్ ఫామ్-26, లేటెస్ట్ నామినేషన్ పత్రాలను మాత్రమే వినియోగించాలన్నారు.

## నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలి

### గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి

**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)**నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలని గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి అధికారులను ఆదేశించారు.పోలీస్ కవాతు మైదా నంలో ని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో ఐజీ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు, భద్రత పరమైన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులను పరిచయం చేసుకొని, జిల్లా యొక్క నైసర్గిక, భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్ లు, చెక్ పోస్టుల వివరాలు, వల్నరబుల్ ప్రాంతాలు, భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలు గురించి తెలుసుకున్నారు. ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను , ఇతర డ్యూటీల విషయంలో, పోలింగ్ కేంద్రాల వద్ద పాటించవలసిన ఎంసిసి రూల్స్ గురించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలక్షన్ క్యాంపెయిన్ కు వచ్చే ముఖ్యమైన వి.వి.ఐ.పి లకు పటిష్ట భద్రతా ఏర్పాట్లను చేయాలని, అందుకు తగిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని , తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు నామినేషన్స్ కు, ఎం సి సి నిబంధనలు అనుసరించి తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, నోడల్ అధికారి అప్రమత్తంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. చెక్ పోస్టుల వద్ద అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు డిపాజిట్ చేసుకున్న ఆయుధాల గురించి, ఎగ్జిక్యూట్ చేసిన వారెంట్ ల గురించి, బైండోవర్ ల గురించి, నేర చరిత్ర కలిగిన వారి వివరాలు, సమస్యాత్మక ప్రాంతాలలో కేంద్ర బలగాలతో జరిపిన ఫ్లాగ్ మార్చ్ గురించి క్షుణ్ణంగా ఐజీ ఆరా తీశారు. ఎన్నికల్లో ఈవిఎం ల రవాణా, భద్రతా విషయాలు, సిబ్బందికి సదుపాయాలు, ఇతర విషయాలపై సమీక్షించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో, వార్డు లలో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ యస్.పి.(క్రైమ్స్) ప్రసాద్, అడిషనల్ యస్.పి. శ్రీనివాసరావు, డీఎస్పీలు , సిఐలు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన జనసేనలో చేరుతాంచేస్తాం

**(నెల్లూరు మేజర్ న్యూస్)** జనం మెచ్చిన జనసేనలో చేరుతాంచేస్తాం ప్రజా ప్రభుత్వం ఏర్పరుస్తాం అంటూ జనసేన పార్టీలో యువత చేరికచేస్తాం అప్పుడప్పుడు కనిపిస్తూ విజిటింగ్ ఎమ్మెల్యే గా పేరు పొందిన కనిగిరి వైసిపీ ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు ఏవి నిర్వర్తించలేక కందుకూరు వచ్చి పోటీ చేస్తున్నాడు పెద్ద పావని గ్రామం గుడ్లూరు మండలం కందుకూరు నియోజకవర్గం జనసైనికుల కోరిక మేరకు వచ్చిన జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు గడపగడపకి వెళ్ళినప్పుడు తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొన్నారు బెంగళూరులో ఉంటూ రయల్ ఎస్టేట్ వ్యాపారం చెస్కుంటూ అప్పుడప్పుడు వచ్చిపోతుంటారని ప్రజలందరికీ తెలుసు కందుకూరులో కూడా అదే పరిస్థితి కొనసాగే పరిస్థితి ఉంది ప్రజలందరికీ ప్రజలు ఎవరిని పట్టించుకునే పరిస్థితి లేదు రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో జనసేన పార్టీని పెద్దల సూచనల సూచనల తో మరింత బలోపేతం చేస్తాం.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే

### వైఎస్సార్సీపీ నేత నేహారెడ్డి



**నెల్లూరు, (మేజర్ న్యూస్)**కొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని, ప్రజలకు మరింత మెరుగ్గా సంక్షేమం, అభివృద్ధి అందుతాయని నెల్లూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం కోవూరు నియోజక వర్గం, కొడవలూరు మండలం, గండవరం గ్రామంలో ఆమె తన తల్లి సునంద రెడ్డి, స్థానిక పార్టీనేతలు మాజీ సర్పంచ్ అడపాల మోహన్ క్రిష్ణ, ఎంపీటీసీ పెనాక శ్రీనివాసులురెడ్డి, రామిరెడ్డి రాజేష్ రెడ్డి పార్టీ నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిని పలకరిస్తూ వారికి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలు దేవాలయాలు దర్శించి అర్చకుల ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ మహిళా విభాగం అద్యక్షురాలు మొయిల్ల గౌరి, పార్టీ నేతలు కర్తం జ్యోతి, వెంకటాచలం హిమబిందు, బెందాళం పద్మావతి పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఆదాల

### ... పెద్ద ఎత్తున అన్నదానం



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముందుగా 37వ డివిజన్లోని వేమలశెట్టి బావిసత్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీరామనవమి ఉత్సవాల వేడుకలలో స్థానిక కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి శ్రీసీతారాముల వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ దేవదేవుని ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరం మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మాల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి లంక శివారెడ్డి, జెసిఎస్ మొయిల్లా సురేష్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, కొండేటి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## నెల్లూరు కి వ్యయ పరిశీలకులు రాక

**నెల్లూరు కలెక్టరేట్(మేజర్ న్యూస్):**2024 సాధారణ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా (ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్) నియమితులైన జ్యోతిమోయ్ బయ్ లంగ్, కంచన్ రామ్ మీనా నెల్లూరు నగరానికి విచ్చేశారు.

బుధవారం రాత్రి నగరంలోని ఓ హెూటల్ కు చేరుకున్న వ్యయ పరిశీలకులు (ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్) జ్యోతిమోయ్ బయ్ లంగ్, కంచన్ రామ్ మీనాకు నుడా విసి బాపిరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటరమణ పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. కందుకూరు, కావలి, ఆత్మకూరు, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ గా జ్యోతిమోయ్ బయ్ లంగ్, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ గా కంచన్ రామ్ మీనా వ్యవహరించనున్నారు.

# కోవూరు నియోజకవర్గం

## నేడు ప్రసన్న నామినేషన్ దాఖలు.



విడవలూరు మేజర్ న్యూస్.సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కోవూరు వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గురువారం నామినేషన్లు దాఖలు చేయనున్నట్లు తెలిపారు నియోజకవర్గ కేంద్రమైన కోవూరులోని తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11గంటల నాలుగు నిమిషాలకు తమ నామినేషన్ను ఎన్నికల అధికారులకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

## శేష వాహనంపై శ్రీరాముడు



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:- బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని పెద్దూరులో కొలువై ఉన్న శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి శ్రీరామచంద్ర ప్రభు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామనవమి నుంచి శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. బుధవారం ఉదయం అశేష భక్తుల నడుమ శ్రీరాముని ధ్వజ స్తంభంనకు ధ్వజారోహణము జరిపారు. ఈ ధ్వజారోహణంలో ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు కోడి ముద్దను ప్రసాదంగా పంపిణీ చేశారు. ఆలయంలో భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు. అనంతరం స్వామివారికి తీర్థి ఉత్సవం నిర్వహించారు. రాత్రి శేష వాహనంపై శ్రీరాముని నుంచి రకరకాల పూలతో అలంకరించి దేవస్థానం పరవీధులలో ఊరేగించారు. వేలాది సంఖ్యలో భక్తులు శేష వాహనంపై స్వామివారికి టెంకాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ ఉత్సవాలకు దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త ఎగ్జిక్యూటివ్ అథారిటీ దొడ్ల మురళి కృష్ణారెడ్డి పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. నేడు హంస వాహనం:- శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామి వారు హంస వాహనంపై దర్శనం ఇస్తారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనం ఇస్తారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణ రెడ్డి తెలిపారు.

## వైభవంగా సీతారాముల కల్యాణం



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పంచేడు లోని ఉన్నకోదండరామస్వామివారి ఆలయంలో సీతారాములకళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సుర శ్రీనివాసరెడ్డి ఆయన సతీమణి ప్రదీప దంపతులుస్వామివారికిముత్యాలతలంబ్రాలుపట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణానికిఉభయకర్తలుగావ్యవహరించారు. కన్నుల పండుగగాజరిగినకళ్యాణ మహోత్సవంలో భక్తులువిశేషంగా పాల్గొని స్వామివారికిపూజలు నిర్వహించారు. అనంతరంభక్తులకు తీర్థ ప్రసాదాలు కల్యాణఅక్షతలు అందజేశారు. ఈసందర్భంగా ప్రజలందరికి సీతారాములవారి ఆశీస్సులుఎల్లవేళలా ఉండాలని శ్రీరామనవమిశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాత్రి స్వామివారికి పుష్పాభిషేకం వేడుకగా నిర్వహించారు

# కోటంరెడ్డిని వేమిరెడ్డిని గెలిపించండి



నెల్లూరు (మేజర్ న్యూస్)నెల్లూరు రూరల్ లోని కొమర పూడి గ్రామం, కొండ్లపూడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అషిక్ అలీఖాన్ నిర్వహించారు. నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డిని తమ అమూల్యమైన ఓట్లతో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# రామావతారం విగ్రహం వద్ద విశేష పూజలు



నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్) శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు బుధవారం నాడు శ్రీరామనవమి సందర్భంగా కొండ రోడ్డు మార్గం నందు దశావతారాలు అయిన రామావతారం విగ్రహం వద్ద విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈపూజ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వి. గిరికృష్ణ, ప్రధాన అర్చకులు శ్రీ భాస్కరా చార్యులు, అర్చకులు శ్రీ కృష్ణమా చార్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బొర్రు రాజీనామా

బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-సామాజిక కార్యకర్త, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రు రాము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన బుచ్చిరెడ్డిపాలెం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. మినగల్లు సేవా సమితి ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి సతీమణి బొర్రు పూజితను గెలిపించుకోవడం జరిగింది అన్నారు. అనంతరం వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మొదటిసారిగా రాజకీయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో పార్టీకి తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తాను వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీకి రాజీనామా చేస్తున్నాను. త్వరలోనే భవిష్యత్తు కార్య చరణ ప్రకటిస్తానన్నారు.

## దేశం నేత మృతి

బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:- బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేత తూపిలి నరసయ్య బుధవారం నాడు తన స్వగృహం నందు అనారోగ్యంతో మృతి చెందాడు. మండలంలోని తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య నరసయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తక్షణం ఖర్చులకోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తాము మంచి నేతను కోల్పోవడం బాధగా ఉందని నరసయ్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హరికృష్ణ తెలిపారు .ముంగర సుధాకర్, గద్ది నరసింహారావు, సింగిరి పెంచలయ్య, కొత్తపట్నం ప్రసాద్, కొత్తపట్నం వెంకటరత్నం, మహేంద్ర, గోపి, మధుసూదనరావు నరసయ్య మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నేడు ప్రశాంతి రెడ్డి నామినేషన్



విడవలూరు మేజర్ న్యూస్.కోవూరు టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గురువారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తన నామినేషన్లు దాఖలు చేయనున్నట్లు తెలిపారు నియోజకవర్గ కేంద్రమైన కోవూరులోని తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటల 20 నిమిషాలకు తన నామినేషన్లు ఎన్నికల అధికారికి అందచేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరికలు.



చేజర్ల, మేజర్ న్యూస్చేజర్ల మండలం పెరుమాళ్ళపాడు, తూర్పు కంభంపాడు గ్రామాలకు చెందిన పలువురు టిడిపి పార్టీని వీడి బుధవారం చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో బోడిపాడు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెరుమాళ్ళపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సయ్యద్ అజ్మీర్, మస్తాన్ గ్రామంలోని ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీ వర్గాలకు చెందిన వారిని మరియు తూర్పు కంభంపాడు వైసిపి నాయకులు పెంచల నరసింహులు గ్రామంలోని అరుంధతి వాడకు చెందిన వారిని వైసీపీ పార్టీలో చేర్పించారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు విక్రమన్నను రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు భాగస్వామ్యం అవుతామని పార్టీలో చేరిన వారు తెలిపారు.

## 22వ డివిజన్ టిడిపి నేతలు వైసీపీలో చేరిక

### -మలిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో చేరిక



నెల్లూరు (మేజర్ న్యూస్) నెల్లూరు టిడిపి నేతలు పినిశెట్టి రాము, అక్బర్ నవాజ్ ఇరువురు నాయకులు ఆ పార్టీని వీడి సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీని వీడి నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధిని ఆకాంక్షించి స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పినిశెట్టి రాము, అక్బర్ నవాజులకు గౌరవప్రదమైన స్థానం కల్పించి, తగిన ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## వాడవాడలా భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలంలో వాడవాడల శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు వింజమూరులోని వైశ్య బజారునందలి శ్రీ రామాలయం వద్ద సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు వైశ్య సోదరులు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఉదయాన్నే భక్తులందరూ శుభ్రంగా తలంటు స్నానమాచరించి ఇష్టదైవమైన రామచంద్రుని పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని రామాలయాలకు వెళ్లి రామ దర్శనం చేసుకున్నారు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పూనేతులయ్యారు

## కుక్కల దాడికి బలవుతున్న జీవాలు ఆవేదనలో యజమానులు..



**వింజమూరు మేజర్ న్యూస్** జీవాలు ఊరికి దూరంగా నిలువ చేసి ఉండడంతో కుక్కలు విచ్చలవిడిగా దాడి చేస్తూ చంపి వేస్తున్నాయి దీంతో రైతు జీవాల యజమానులు ఆవేదన చెందుతున్నారు మండలంలోని ఊటుకూరు గ్రామంలో కుక్కల బెడదతో జీవాలు రైతులు బేంబేలెత్తుతున్నారు. ఎక్కడ చుసిన మూగ జీవాలపై విచక్షణ రహితంగా దాడి చేస్తున్నాయి,పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న స్పందన లేదని జీవాలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అర్ధరాత్రి సమయంలో రైతు మందాడి. వెంకటేశ్వర్లు కి సంబంధించిన గొర్రెలను, కుక్కలు విచక్షణ రహితంగా కొరికి చంపేశాయి. మొత్తం 25గొర్రెలు,4మేకలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నామని, కానీ ఇలాంటి దురదృష్టకర సంఘటన వలన మాకు జీవనదారం కోల్పోయమని ఆయన కన్నీటి పర్యంతం అయ్యారు. ఇప్పటికైనను పంచాయతీ అధికారులు గానీ సంబంధిత అధికారులు గానీ స్పందించి మాకు రక్షణ కల్పించవలసిందిగా జీవాల యజమానులు కోరుతున్నారు

## అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు స్థానిక సుభాషిని ఫిల్లింగ్ స్టేషన్ మరియు ఇండియన్ గ్యాస్ గోడౌన్ సమీపంలో అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు ఎం చంద్రమౌళి ఆధ్వర్యంలో పెట్రోల్ స్టేషన్కు వచ్చే ప్రయాణికులకు వాహనదారులకు అగ్ని ప్రమాదాలు జరిగినట్లయితే ఎలా తప్పించుకోవాలో అదేవిధంగా గ్యాస్ వల్ల జరిగే అగ్ని ప్రమాదాలతో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రత్యక్షంగా చేస్తుంటారు అగ్ని ప్రమాదాలు తీసుకోవడం జాగ్రత్తల కరపత్రాలలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులున్నారు

# మామ కోసం కోడలు విస్తృత ప్రచారం

**ఉదయగిరి మేజర్ న్యూస్.** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో , మేకపాటి నిహారిక, చేపట్టిన ప్రచారం మంగళవారం ఉదయగిరిలో హోరెత్తింది. ముందుగా ఉదయగిరిలోసినిమా సెంటర్ శ్రీనగర్ మంగలి కట్ట లోకి అడుగుపెట్టె క్రమంలో బాణా సంచా తో స్వాగతం పలికారు. కాలనీ లోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ తమదైన శైలిలో ప్రచారం చేస్తూ దూసుకు వెళ్లారు. నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను వింటూ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అయిన మామ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలంటూ అభ్యర్థించారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గ రూపురేఖలు మారాలంటే పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. నిహారిక ప్రచార పర్వంలో ముందుకు రావడంతో వందల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి మనుమరాలు ఐర ప్రచారం అందరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ గానుగపెంటపల్లి సీఎం ఓబుల్ రెడ్డి, జడ్పీటిసి మోడీ రామాంజనేయులు సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, అశోకకుమార్ సామ్రాట్ సలీం టింకర్ బాబు అక్క ప్రమీల సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం ఎంపీటీసీ పెద్ద మస్తానీ ఉప్పుటూరి పద్మ వీరితోపాటు ఉదయగిరి మండలంలోని వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే మా లక్ష్యం ఎమ్మార్పీఎస్ నేతలు

**వింజమూరు మేజర్ న్యూస్**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకుఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బుధవారం వింజమూరు లోని వీఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెల తిరుమలేశు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పందిటి అంబేద్కర్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకై అండగా నిలిచిన ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మరియు మాదిగలు కృషి చేయాలని అదేవిధంగా ఎన్డీఏ కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్, గెలుపు ప్రతీ ఒక్కరి భాద్యతగా భావించాలని ఎందుకంటే నియోజకవర్గం ప్రజలకు ఆయన చేసిన మేలు అంతా ఇంతా కాదని అలాంటి గొప్ప మనసున్న వ్యక్తిని గెలిపించుకుంటేనే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి మేలు జరుగుతుందని అదేవిధంగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ గ్రామ స్థాయిలో కీలక భూమిక పోషిస్తుందని నేటి నుండి ప్రచారంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలిపించుకునే భాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని ఎస్సీ వర్గీకరణ పై స్పందించని వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాదిగల ఓటు అడిగే హక్కు లేదని మనల్ని మోసం చేసే వారికన్నా మన ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారి పక్షాన నిలవాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని ఎస్సీ వర్గీకరణ పై స్పందించని జగన్ మోహన్ రెడ్డిని మాదిగలు చిత్తు చిత్తుగా ఓడించాలని ఎమ్మార్పీఎస్ నేతలు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎన్డీఏ కూటమికి మద్దతుగా ప్రచార కమిటీ నిర్మాణం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ,ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మంద సుజాత మాదిగ,నియోజకవర్గ సహాయ కో ఆర్డీనేటర్ బెజవాడ బాల గురవయ్య మాదిగ, ప్రచార కమిటీ సభ్యులుగా గొల్లపల్లి మోహన్ రావు మాదిగ, నందిపోగు వెంగళరావు మాదిగ,గోసాల సుధాకర్ మాదిగ,చేవూరి రవితేజ మాదిగ,గంగపట్ల సింహాద్రి మాదిగ,కొడవటిగంటి కిరణ్ మాదిగ,తాటిపూడి డేవిడ్ మాదిగ,మద్దు ప్రసాద్ మాదిగ,పిడతల అనిల్ ,గంగపట్ల నాగరాజు మాదిగ,గంగపట్ల రవీంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు

## పలువురు వైసీపీ నుండి తెలుగుదేశం లోకి చేరిక



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పంచాయతీ పరిధిలోని గంగ మెట్ట నివాసులు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు సురేష్ వారిని సాదరంగా తెలుగుదేశం కండువాలు కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని నెల్లూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అలాగే ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థి అయిన కాకర్ల సురేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ముస్లిం సోదర సంక్షేమానికి వారి యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు షేక్ సుభాని భాష షేక్ సద్దాం షేక్ అల్తాఫ్ లతీఫ్ ఇరానీ వారితో కలిసి సుమారు 50 మంది దేశం పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ చల్ల శ్రీనివాసులు యాదవ్ గూడ నర్సారెడ్డి ఎంపీపీ మోహన్ రెడ్డి కోడూరు నాగిరెడ్డి షేక్ మహబూబ్ బాషా ఎమ్మెస్ నాయుడు షేక్ ఖాజావలి షేక్ అబ్దుల్ నబీ ఇతర ముస్లిం సోదరులు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## శ్రీ గురప్ప స్వామికి శ్రీరామనవమి ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు నడుమూరు నందు వేం చేసియున్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ అమ్మవార్లకు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఉదయాన్నే స్వామివారికి అమ్మవార్లకు క్షీరాభిషేకములు జరిపించి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు స్వామివారిని అమ్మవార్లను సుగంధ పరిమళ పుష్పమాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు భక్తులు ఉదయాన్నే ఆలయాన్ని చేరుకుని స్వామివారిని దర్శించుకుని కయా కర్పూరం చెల్లించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు ఈ కార్యక్రమాలను దారి బత్తిన గురవారెడ్డి పర్యవేక్షించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు



సంగం లోని శ్రీ రామచంద్రాపురం రామాలయంలో,ఆంజనేయస్వామి ఆలయం లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.స్వామి అమ్మవార్లను పరిమళ పుష్పాలతో అలంకరించి మండపంపై కొలువుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణం అర్చకుల వేదమంత్రాల నడుమ అత్యంత వైభవంగా సాగింది.భక్తులు స్వామి అమ్మవార్ల కల్యాణాన్ని తిలకించి తరించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కల్యాణాన్ని తిలకించి తరించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు మండలంలోని పొనుగోడు హసనాపురం గుంపర్లపాడు చిరమణ రాజవోలు గుడిపాడు. అనుమసముద్రం తదితర గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు అనుముసముద్రం గ్రామంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఉభయకర్తలగా పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు పానకం వడపప్పును అందజేశారు అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి ని సన్మానించిన మన్నవ, మలిశెట్టి .



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా మాలేపాటి సుబ్బానాయుని అధిష్టానం నియమించడం జరిగింది. నియామకం కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు సంతోషం వ్యక్తపరిచారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మాలే పార్టీని బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఆయనను సన్మానించారు. వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అసలైన విధేయతను ప్రదర్శించి ధైర్యంగా అధికార పార్టీని ఎదిరించి నిలబడి కార్యకర్తలకు మనో ధైర్యాన్ని పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారని పార్టీకి ఆయన చేసిన సేవలు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తించి పార్టీలో ఆయనకి సముచిత స్థానం కల్పిస్తానన్న విధంగా ఈరోజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది. కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో ఈ పదవితో రాకతో ఎంతో ఉత్సాహం పెరిగిందని వారు తెలిపారు. అనంతరం మాలేపాటి మాట్లాడుతూ,కష్ట కాలంలో పార్టీకి అండగా నిలబడినందుకు అధిష్టానం నా మీద నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే నారా లోకేష్ అలాగే బీదర్ రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు అంతం వరకు నమ్మకంగానూ పార్టీకి పనిచేస్తానని రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గం నుండి కావ్య కృష్ణారెడ్డిని మరియు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసేంతవరకు విశ్రమించేది లేదని అని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఎవరికైతే సంక్షేమ పథకాలు రాకుండా ఆగిపోయి ఉన్నాయో సంక్షేమ పథకాలు పునరుద్ధించేందుకు తన వంతుగా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకం.



**- సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో కొత్త వెలుగులు**
**- భారీ బైక్ ర్యాలీ చేపట్టిన తెలుగు తమ్ముళ్లు**
**- బోగోలు మండలంలో బ్రహ్మరథం పట్టిన ప్రజలు.**

**బోగోలు మేజర్ న్యూస్:-**వైసిపి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని కావలి ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) జగన్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. నవరాత్రాల పేరుతో నవ మోసాలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బోగోలు మండలంలోని కమ్మపాలెం, సోమేశ్వరపురం, బిజివి కండ్రిక, ఎస్ జీవి కండ్రిక, జక్కేపల్లి గూడూరు గ్రామాల్లో పర్యటించిన కావ్య క్రిష్ణారెడ్డికి ప్రతీ గ్రామంలో మహిళలు మంగళ హారతులతో ఘణ స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. తెలుగు తమ్ముళ్లు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. గ్రామాల్లోని టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళలు, వృద్దులు, ప్రతి ఒక్కరినీ కలిసిన ప్రేమతో పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడుతూ తన ప్రచారాన్ని కొనసాగించారు. మే 13న జరిగే ఎన్నికల్లో కావలి ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపుతామన్నారు. ఎన్నికలు వస్తే డ్రామాలు ఆడటం వైసీపీ నాయకులకు పరిపాటయిందని, వైసీపీ నాయకులు నయవంచనకు మారుపేరని, పోయిన ఎన్నికల్లో ఓటు వేసిన అన్ని వర్గాల వారిని నట్టేట ముంచారని, వారు చెప్పే కల్లబొల్లి కబుర్లకు మోసపోవద్దని ప్రజలను కోరారు. వచ్చే ఎన్నికల అనంతరం ఏర్పడే కూటమి ప్రభుత్వంలో లోకల్ మ్యానిఫెస్టో లో తెలిపిన ప్రతి హామీని నెరవేర్చి మీ రుణం తీర్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీ లోకి చేరికలు

**బోగోలు వైసీపీ నుండి టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు.**
**గ్రామాలకు గ్రామాలు టీడీపీ**
**కంచుకోటలుగా మారుతున్న వైనం.**



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి చేరికలు కొనసాగుతున్నాయి.. బోగోలు మండలం కోళ్లదిన్నె గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గొల్లపల్లి మౌళి, సమాధి రమేష్, మొక్కా ఆనంద్, పులి పుల్లయ్య, మానికల శీనయ్య, పొట్లూరి వెంకట్యశ్వర్లు, పొట్లూరి శ్రీకాంత్, పల్లెబోయిన ప్రసాద్, పల్లెబోయిన శీనయ్య, తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. వీరికి ఎన్ డిఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కావ్య క్రిష్ణారెడ్డి ఇస్తున్న హామీలు, ఆయన పై గల నమ్మకంతో గ్రామాలకు గ్రామాల ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరి, ఆ గ్రామాలను టీడీపీ కి కంచుకోటలుగా మారుస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి టీడీపీ లో చేరడం జరిగిందన్నారు. కావలి అభివృద్ధి కావ్యతోనే సాధ్యమని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఒంటేరు ప్రసన్న కుమార్, ఒంటేరు మాల్యాద్రి, మంచాల కొండయ్య, ఒంటేరు పెనుకొండయ్య, తదితరులు పాల్గొన్నారు..

## ఉదయం నడకలో ప్రజలకు నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విక్రం రెడ్డి.



**చేజర్ల, మేజర్ న్యూస్**ఉదయం నడకలో ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు శ్రీరామనవమి శు భాకాంక్షలు కూడా తెలియజేశారు. రాజకీయాలకు కొత్త అయినప్పటికీ విక్రం రెడ్డి ఏ కార్యక్రమం చేపట్టిన ఆ పని నూతన పరవడికి శ్రీకారం చుడుతుంది. అందులో భాగంగానే ఎన్నికల ప్రచారంలో అలసి సొలసి మంగళవారం రాత్రి చేజర్ల మండలం, బోడిపాడు కొండారెడ్డి నివాసంలో విశ్రాంతి తీసుకున్నారు.లోకాభిరాముడు ఆ శ్రీరామచంద్రమూర్తి నవమి పురస్కరించుకుని ఉదయాన్నే లేచిన ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి మార్నింగ్ వాక్ తో పాటు మూడు గ్రామాల ప్రజలకు (బోడిపాడు, చేజర్ల, మడపల్లి) అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వ్యక్తిగత సహాయకుడుతో ఉదయం నడకకు బయలుదేరిన ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి వెంట అడుగులో అడుగు వేసుకుంటూ నాయకులు వందలాదిమంది కార్యకర్తలు ఆయనను అనుసరించారు. బోడిపాడు చేజర్ల గ్రామం మీదుగా మడపల్లి వరకు మూడు కిలోమీటర్లు విక్రమ్ రెడ్డి మార్నింగ్ వాక్ చేస్తూ అందరిని పలకరిస్తూ రామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ అందర్నీ ఉత్సాహపరిచారు. ఎన్నికల సీజన్ కావడంతో మేకపాటి విక్రమ్ రెడ్డి మార్నింగ్ ప్రాధాన్యత సంతరించుకుని మూడు గ్రామాల పరిధిలోని ప్రజలు పలకరించి సంఘీభావం తెలిపారు. మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే వెంటా యువత పెద్ద ఎత్తున పాల్గొని సెల్ఫీలు ఫోటోలు దిగడం కనపడింది.కార్యక్రమంలో ఆయన వెంట చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బోయిల్లా మాలకొండ రెడ్డి, పూనూరు బాలగంగాధర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు, బషీర్ అహ్మద్ పూనూరు మాలకొండ రెడ్డి, పల్లం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వంగవరపు దామోదర్ రెడ్డి. అంద్రా వెంకట్ రెడ్డి, మహమ్మద్ రఫీ, ఉడుత పుల్లయ్య యాదవ్, ఒంటేరు సుధీర్ రెడ్డి, పటాన్ రసూల్ ఖాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

### నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి ఎమ్మెల్యే రామిరెడ్డి పిలుపు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో నియోజకవర్గ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పత్రికల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మొదటిగా కావలి నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గురువారం ఎన్నికల నోటిఫికేషన్ సందర్భంగా నామినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. వైఎస్ఆర్సిపి తరఫున నామినేషన్ కార్యక్రమం ఉదయం ఎనిమిది గంటలకు స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు దాఖలు చేయబడుతుందని కావలి నియోజకవర్గ ప్రజలు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజానీకానికి మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న సందర్భంగా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు మరల కావలి నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి తరపున పోటీ చేయుచున్నానని ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని, అలాగే నామినేషన్ కార్యక్రమానికి సహృదయంతో వచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి వైసీపీ పట్టణ మరియు రూరల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కమ్మపాలెం లో వైసీపీ నుండి టీడీపీ లోకి చేరిక



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం కమ్మపాలెం వైసీపీ నుండి పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు.. బుధవారం బోగోలు మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టిపాటి ప్రభాకర్, కొమ్మి ఆనంద్, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.. వీరికి ఎన్ డిఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు..

### అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం.



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామంలో వెలసిన శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణ వేడుక అంగరంగ వైభవంగా జరిగాయి. సీతారాముల కల్యాణ వేడుక కను పండగ సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ స్వామివారి కల్యాణ వేడుక సాగింది. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పసుపులేటి సుధాకర్ దంపతుల చేతి మీదుగా స్వామివారి కల్యాణ వేడుక జరిగింది.

# సర్వేపల్లి నియోజకవర్గం

## సాయి బాబా మందిరంలో శ్రీరామనవమి వేడుకలు....



**పొదలకూరు (సూర్య)మేజర్ న్యూస్..**పట్టణంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో శ్రీరామ నవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కమిటీ సభ్యులు ఆలయాన్ని వైభవంగా తీర్చి దిద్దారు.సాయి మందిరాన్ని ఆకర్షణీయమైన పూలతో అలంకరించారు. బాబా మందిరం పై పతాకావిష్కరణ, శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా దేవినేని నాగేశ్వరరావు నందకుమారి దంపతులు వ్యవహరించారు

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్...**మండల పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రామమందిరం వీధిలోని ఆలయంలో శ్రీసీతారామ లక్ష్మణ ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించారు. రామాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మండలమంతా జై శ్రీరామ్ అంటూ భక్తి భావంతో నిండిపోతుంది. లోక కళ్యాణం కోసం రామయ్య కళ్యాణం వాడవాడలా జరిపించటం ఆనవాయితీగా వస్తోంది.మండలంలోని పలు రామాలయాలు,ఆంజనేయస్వామి ఆలయాల్లో ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పంచాయతీ బస్టాండ్ ఆవరణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు భక్తులకు వడపప్పు పానకం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రాచపూటి ధనుంజయరావు, చింత గింజల సుబ్రహ్మణ్యం, డాక్టర్.జొన్నలగడ్డ. బ్రహ్మయ్య, కాశీనాయన తదితరులు పాల్గొన్నారు.

## తాటిపర్తి లో సోమిరెడ్డి శృతి రెడ్డి ప్రచారం



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..** మండలంలోని తాటిపర్తి గ్రామంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి టిడిపి తరపున బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ మామ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలిరెడ్డి హనుమారెడ్డి, సుబ్బిరామిరెడ్డి,పల్లారపు.కృష్ణ యాదవ్, కందే.మస్తానయ్య, సుజిత్ రెడ్డి,పార్లపల్లి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# సీఎం జగన్ పాలన నిర్వీర్యం.

## మైనార్టీ సదస్సులో డాక్టర్ సోమిరెడ్డి సింధు రెడ్డి ఆరోపణ.




**ముత్తుకూరు ఏప్రిల్ 17( మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ పరిపాలన నిర్వీర్యంగా తయారైందని నేరాలు-ఘోరాలు తప్ప ప్రజాపాలన ఎక్కడ ఉందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమార్తె డాక్టర్ సోమిరెడ్డి సింధు రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని షాదీ మంజిల్ నందు సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సదస్సు జరిగింది. ఆ పార్టీ సీనియర్ రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఆయన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల పార్టీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున యాదవ్, తెలుగు మహిళలు రమణమ్మ, ఐటి విభాగం నిర్వాహకులు సతీష్ నాయుడు, తెలుగు యువత కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల శివకుమార్, మత్స్యకార కమిటీ భాగం అధ్యక్షుడు ఏడుకొండలు, మైనార్టీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి కుమార్తె సింధు రెడ్డి మాట్లాడారు. మైనార్టీలకు విలువ, గౌరవం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి జీవితాన్ని అంకితం చేసిన తన తండ్రి సోమిరెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. 20 సంవత్సరాలగా సర్వేపల్లి లో పోరాటం చేస్తున్న ఆయనకు ఈ ఎన్నికల్లో విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీ కుటుంబాలు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. సోమిరెడ్డి గెలిస్తేనే కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ జరుగుతుందన్నారు. తదుపరి మైనార్టీ నాయకులు షఫీ ఉల్లామాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఎంతోమంది ముస్లింలు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆవేదన చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేకుండా పోయాయని ఆయన విమర్శించారు. చంద్రబాబు పరిపాలనలోనే మైనార్టీలకు రక్షణ ఉండేదని మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఖాదర్ భాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిముల్లా , మండల మైనార్టీ నాయకులు షబ్బీర్, మహబూబ్ బాషా, ఫరీద్, మోదిన్, ఐనమ్ తుల్లా , ఖయ్యూంతదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి పునాది యువశక్తి..

## సర్వేపల్లి టీడీపీ సమన్వయ కర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**తెలుగుదేశం పార్టీకి పునాది యువశక్తి అని, అలాగే ఏ రంగంలో అయినా ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలనుకునే యువతకు మొదటి ఎంపిక టీడీపీ పాలన అని టిడిపి సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగు యువత సదస్సును మండల తెలుగు యువత ,టీఎన్ఎస్ఎఫ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.మారుతున్న శాస్త్ర విజ్ఞానానికి అనువుగా ఎప్పటికప్పుడు తనను తాను తీర్చిదిద్దుకునే నిత్య విద్యార్థిగా పిలువబడే నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ నాయకత్వంలో యువత భవితకు భరోసా ఇవ్వగలిగిన ఏకైక పార్టీగా తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చుకుందన్నారు. అందుకే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఈసారి అసెంబ్లీకి పంపాల్సిన అవసరం ప్రతి ఒక్క యువతి, యువకులపై ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు అనేక దేశాల్లో తెలుగు వాళ్ళు తమ సత్తా చాటుతున్నారంటే కారణం చంద్రబాబు ఇప్పించిన అవకాశాలేనని గుర్తుచేశారు. సీఎం జగన్ ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కి నెట్టారు అన్నారు. అదే బాటలో మంత్రి కాకాణి ధనదాహం, అవినీతి అక్రమాల్లో కూరుకుపోయిన మంత్రి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేశారన్నారు. మంత్రి కాకాణి అక్రమాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను,దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టడంలో, పోరాటాలు చేయడంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటారన్నారు. కృష్ణ పోర్టు కంటైనర్ టెర్మినల్ తరలిపోవడం మొట్టమొదటి గుర్తించిన సోమిరెడ్డి ఉద్యోగుల తరఫున చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ప్రజారాజధాని అమరావతిని ఎంతో దూరదృష్టి తో చంద్రబాబు తయారు చేస్తే,వైసీపీ ఈ ఐదేళ్లలో అస్తవ్యస్తం చేసిందన్నారు. అమరావతి తోపాటు,రాష్ట్ర భవిష్యత్తును చంద్రబాబు మాత్రమే గాడిలో పెట్టగలరని తెలిపారు. అమరావతి ప్రాంతంలో చంద్రబాబు అప్పటిలో తీసుకొచ్చిన విట్, ఎస్ఆర్ఎం, అమృత విశ్వవిద్యాలయాలు ఇందుకు ఉదాహరణ అని తెలిపారు.అంబేద్కర్ విదేశీ విద్యానిధి, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పేర్లతో అమలైన ఈ పథకాల కింద 15 దేశాల్లో పీజీ, పిహెచ్డి, ఎంబీబీఎస్ వంటి ఉన్నత చదువులు చదివేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకైతే రూ.15 లక్షలు... ఈబీసీ, కాపు విద్యార్థులైతే రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించేవారన్నారు.అర్హతలు కలిగిన దాదాపు 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.2 వేల నిరుద్యోగభృతిని ముఖ్యమంత్రి యువనేస్తం పథకం ద్వారా ఇచ్చారన్నారు.బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ తదితర కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు యువతకు ఆర్థిక సాయం అందించారన్నారు.నవ్యాంధ్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు ఐటి టర్నోవర్ను 10 రెట్లు పెంచడంతో పాటు, ఐటీ ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేసారన్నారు. ఈ దఫా నిరుద్యోగ భృతి 3 వేల తో పాటు యువతకు 20 లక్షల ఉద్యోగాలను చంద్రబాబు నాయుడు నారా లోకేష్ సృష్టిస్తారు అన్నారు. క్రీడలకు చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహం నభూతో నభవిష్యతి అనే చెప్పాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు,దేవినేని.శరత్, తెలుగు యువత మండల అధ్యక్షులు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి,బోగోలు. భాస్కర్ రెడ్డి, రావూరు.సుధీర్, దుర్గాప్రసాద్,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కలగట్ల సందీప్, పిన్నెల ప్రభాకర్, కోదూరు భాస్కర్ రెడ్డి ,జనసేన మండల అధ్యక్షుడు అనిల్ ,బిజెపి మండల అధ్యక్షులు అయోధ్య రామయ్య గౌడ్, చిరంజీవి నవీన్ ,కాకులూరి నారాయణ, రోహిత్, జహీర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రైతును మోసం చేసిన వారెవరూ చరిత్రలో బాగుపడలేదు..

## మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**రైతును మోసం చేసిన వారు చరిత్రలో ఎవరూ బాగుపడలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం అల్లూర్తి గ్రామంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు 2014 ఎన్నికల్లో 607 హామీలు ఇచ్చి, ఆరు హామీలను కూడా అమలు చేయలేదన్నారు. రుణమాఫీ చేస్తానని నమ్మించి రైతులను, మహిళలను మోసం చేశాడని గుర్తు చేశారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఏం చెప్పాడు ..ఏం చేశాడు అనేది ఆలోచించాలన్నారు. అలాగే 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఏమి చెప్పాడు, ఏం చేశాడు అన్నది ఆలోచించి ఓటు వేయాలని సూచించారు .మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ ప్రాంతానికి చెందిన వాడు కాదని ,నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం అని తెలిపారు. సెంటు పొలం కూడా ఎండిపోకుండా సమగ్రంగా సాగు నీరు అందించినట్లు పేర్కొన్నారు. సోమిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రైతులు ధాన్యాన్ని 12, 13 వేలకు తెగ నమ్ముకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు ,వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవ్వా పింఛన్ వస్తుందా..... అక్క సంక్షేమ పథకాలు అందినాయా.



**ముత్తుకూరు ఏప్రిల్ 17( మేజర్ న్యూస్)** అవ్వ పింఛన్ వస్తుందా... అక్క సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ గడపగడపలో అవ్వ, తాతలు ను అక్కచెల్లెమ్మలను పలకరిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని బీసీ, సాయిబాబా, ఎమ్మార్వో కాలనీల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమెతో పాటు మండల వైకాపా అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, స్థానిక నాయకులు, వైకాపా సర్పంచ్లు దువ్వూరు హారిక రెడ్డి, అన్నాబత్తిన కృష్ణవేణి, లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు నవీద్ భాషా , పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసిన అభివృద్ధి దృష్టిలో పెట్టుకోవాలని ఓటర్లకు పూజిత సూచించారు. ఎన్నికలు చాలా కీలకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు కోరుకునే పరిపాలనే సాగిస్తాం...

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో... నెల్లూరు నగరం 51,52 డివిజన్లలో నిర్వహించిన మినీ ర్యాలీ అదుర్స్ అనిపించింది. ముందుగా నారాయణకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని రంగనాయకులపేట రైల్వే గేట్ వద్ద నుంచి సాగిన మినీ ర్యాలీలో...నారాయణతోపాటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ర్యాలీకి....వేలాది మంది తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలు, స్వచ్ఛంధంగా ప్రజలు తరలి రావడంతో...రంగనాయకులపేట ప్రాంతం పసుపుజెండాలతో నిండి పోయింది. ప్రచారంలో నారాయణకి అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ...భారీ గజమాలతో సత్కరించారు. జై టీడీపీ...జై నారాయణ...అంటూ నినాదాలు హోరెత్తించారు. నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర పొంగూరు, షరణిలు మహిళా శక్తి టీంతో కలిసి ప్రచార రథానికి ముందు వెళుతూ...రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజల్ని కోరారు. వారికి స్థానిక మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. 51,52 డివిజన్ల ప్రజల ఆదరణ మరువలేనిదన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని... 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలే వ్యత్యాసం వేసుకుంటున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో వాళ్లకి ఏవేవో హామీలు చెప్పి మభ్య పెట్టి...ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని చెప్పి నమ్మిస్తే... వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని...ఆ రోజులు పోయాయని...ప్రజలేమి అమాయకులు కాదని వైసీపీ నాయకులకు తనదైన శైలిలో చురకలంటించారు. ఏ డివిజన్‌కి వెళ్లినా ప్రజలందరూ ఒకటే మాట అంటున్నారని...సార్ మీరు రావాలా...ఆగిపోయిన పనులన్నింటిని మీరే పూర్తి చేయాలని చెబుతుండడం నిజంగా చాలా సంతోషంగా ఉందన్నారు. మే 13 కోసం మేమంతా వెయిట్ చేస్తున్నామని ప్రజలే ఓపెన్ గా చెబుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోన్న వైసీపీ ప్రభుత్వంపై ప్రజలే విసిగిపోయారన్నారు. 2014 టీడీపీ ప్రభుత్వంలో...పార్టీలు...వైసీపీ నాయకులు, టీడీపీ నాయకులు అన్న తేడా చూడలేదని... ఎవరు అడిగినా వారికి అన్నీ కార్యక్రమాలు చేసి పెట్టామని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని నమ్ముకున్న చిన్న చిన్న కాంట్రాక్టర్లందరూ నాశనమైపోయారని ఆరోపించారు. మా ప్రభుత్వంలో ప్రజలకి ఇసుకని ఫ్రీగా ఇచ్చామన్నారు. ఎప్పుడైతే ఒక సెక్టార్ దెబ్బతింటే...దానికి అనుబంధంగా ఉన్న సెక్టార్లన్నీ పూర్తిగా దెబ్బతింటాయని చెప్పారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి చేసిన పనికి...బిల్డర్లు, వ్యాపారస్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులందరూ ఇతర రాష్ట్రాలకి పారిపోయామని ఎద్దేవా చేశారు. మరి కొందరు యువకులు బీటెక్, ఎంబీఏలు చేసి ఉన్నారని..వారందరూ కూడా ఉద్యోగాలు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన జరిగితే...రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఉద్యోగాలు రావని వైసీపీ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. ప్రధానంగా ఉద్యోగాలు రావాలంటే...అన్నీ రంగాలు డెవలప్ కావాలన్నారు. రియల్ ఎస్టేట్ బాగా జరగాలని, అదే విధంగా వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని బాగా చేయాలని...అదే విధంగా అధికంగా రాష్ట్రంలో పరిశ్రమలు రావాలని వస్తేనే...ఉద్యోగాలు వస్తాయన్నారు. ఏ డివిజన్ కెళ్లినా... మాకు డ్రైన్లు వద్దు...రోడ్లు వద్దు...డ్రింకింగ్ వాటర్ వద్దు...ఇంకే వద్దు...మా పిల్లలకి ఉద్యోగాలు లేవని...మీరైనా వచ్చి మా వాళ్లకి ఉద్యోగాలు ఇప్పించాలని అడుగుతున్నారన్నారు. ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలకు ఉద్యోగాలు %ా

# టిడిపి ప్రచారకర్తగా బోడిపాడు ఫీల్డ్ అసిస్టెంట్.

**ఎన్నికల కోడ్ ఈమెకు వర్తించదంట.**

**పని ప్రదేశంలో ఎన్నికల ప్రచారం.**



**చేజర్ల, మేజర్ న్యూస్:**ఎన్నికల కోడ్ సమయంలో ప్రభుత్వం నుండి ఏ విధమైన పారితోషకం తీసుకుంటున్న తాత్కాలిక ఉద్యోగైన ఎన్నికలకు, ప్రచారానికి దూరంగా ఉండాలి. కానీ ఆ ఫీల్డ్ అసిస్టెంట్ మాత్రం దర్జాగా టిడిపికి ప్రచారకర్తగా ఉపయోగపడుతుంది. ఇదేమని అడిగిన సహచర ఉద్యోగులను, విలేకరులను భయపెడుతూ వచ్చేది మా ప్రభుత్వమే ఏం చేస్తారు చూద్దామన్నట్టుగా వ్యంగ్యంగా మాట్లాడుతుంది.వివరాల్లోనికి వెళితే చేజర్ల మండలం బోడిపాడు గ్రామ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకురాలుగా షేక్ హాజరత్తమ్మ పనిచేస్తుంది. బోడిపాడు గ్రామంలో ప్రస్తుతం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జోరుగా సాగుతున్నాయి. సదరు హాజరత్తమ్మ ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని కూలీలను ప్రలోభ పెడుతూ పరోక్షంగా రాజకీయ పార్టీ ప్రచారకర్తగా మారింది. ఆమె చరవాణికి సైతం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటోతో పాటు జై తెలుగుదేశం అంటూ స్టికర్ వేసుకుని మరి ప్రచారం చేస్తుంది. పని ప్రదేశంలో ఇలా ఎన్నికల ప్రచారం ఏమిటని కొందరు కూలీలు, విలేకరులు ప్రశ్నించగా వచ్చేది మా ప్రభుత్వమే ఏం చేస్తారో చేసుకోండి అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడడం అందర్నీ ఆశ్చర్య పరుస్తుంది. ఇలా ప్రభుత్వ సర్వెంట్ అయ్యుండి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రచారంలో పాల్గొనడం ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కినట్లుంది. బుధవారం ఈ విషయాన్ని గ్రామస్తులు మండల ప్రజా పరిషత్ అధికారి మరియు ఉపాధి హామీ పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ ఫిర్యాదు చేయడంతో వారు విచారణ ప్రారంభించారు.

# 24వ డివిజన్ ను దత్తత తీసుకుంటా

**- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రకటన**

**- పసుపుమయమైన కనుపర్తిపాడు .**



**నెల్లూరు ( మేజర్ న్యూస్ )**నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 24వ డివిజన్ కనుపర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రచారం హోరెత్తింది. బుధవారం సాయంత్రం నిర్వహించిన రోడ్ షోలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లు పాల్గొన్నారు. కనుపర్తి పాడు గ్రామానికి చెందిన వారితోపాటు కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్, ఇందిరమ్మ కాలనీకి చెందిన వేలాదిమంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం కనుపర్తి పాడు గ్రామం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కనుపర్తిపాడు గ్రామం అంటే నాకు సొంత ఇల్లు లాంటిదన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 365 రోజులు మీ ముందు ఉండే వ్యక్తని ఇలాంటి ఎమ్మెల్యే మీకు దొరకడను కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని ముచ్చటగా మూడవసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరిక మేరకు ఎంపీ గా గెలిచినా వెంటనే 24 డివిజన్ ను దత్తత తీసుకుంటానని ప్రకటించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తాను నిరంతరం ప్రజల్లోనే ఉంటానని ప్రజల కోసమే పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన నేత దుగ్గిశెట్టి సుజయ్ బాబు టిడిపి నేతలు అరవ శ్రీనివాసులు, చెవిరెడ్డి అశోక్ రెడ్డి, పులి హరికృష్ణ యాదవ్, భీమ తాటి సుధాకర్, కలికి శేషారెడ్డి, బైనమూడి సుధాకర్, ఉయ్యాల జగన్ తదితరులు పాల్గొన్నారు

# నెల్లూరును అభివృద్ధికి చిరునామాగా మారుస్తా....

**-క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తా**

**- 10 వ వార్డు ప్రచారంలో వైఎ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి**



**ెల్లూరు, (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. పార్టీ సిటి ఎమ్మెల్యే అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, ముఖ్య నేతలతో కలిసి 10 వ వార్డులో బుధవారం ఎన్నికల పచారం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎంపి విజయసాయిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...నెల్లూరు నగరంలో జరిగిన అభివృద్ధి అంతా తాను మంత్రిగా ఉండగా టీడీపీ హయాంలోనిదేనని అంటున్న టీడీపీ అభ్యర్థి పి.నారాయణ మాటలు కోటలు దాటుతున్నాయాన్నారు..మంత్రి నారాయణ హయంలో అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు..2019%-%24 మధ్య వైఎస్సార్‌సీపీ పాలనలోనే నెల్లూరులో స్థిరమైన అభివృద్ధి జరిగిందని పెర్కొన్నారు. నెల్లూరులో స్థిరనివాసం ఏర్పరుచుకుని నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ నెల్లూరుగా మార్చడమే నా లక్ష్యమని చెప్పారు..నగరంలో పార్కులు, క్రీడా మైదానాలు కొత్తగా ఏర్పాటు చేసి నగర పౌరుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిటి ఎమ్మెల్యే అభ్యర్థి ఎండి ఖలీల్ మాట్లాడుతూ మరొసారి జగన్ గారిని సిఎంగా చేయాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు.ఎమ్మెల్యేగా నాకు,ఎంపిగా విజయసాయిరెడ్డి గారికి అవకాశం ఇవ్వండి.ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు..ఈ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు..పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విజయసాయిరెడ్డి గారిని గెలిపించుకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి నెల్లూరు అభివృద్ధికి కృషి చెస్తారన్నారు..ఈ ప్రచారంలో సిటి అధ్యక్షుడు పెంచల్ రెడ్డి,10వ వార్డు కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్ పార్టీ నాయకులు ఆనం జయకుమార్, కిన్నెర ప్రసాద్,ముక్కల ద్వారక నాథ్,మల్లి నిర్మల పాల్గొన్నారు

# పేదవాడి ముసుగు తో వస్తున్న పెద్ద పెత్తందారుడు జగన్

ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్ ఆరోపించారు. పెత్తందారులు ఎవరో, పేదవారు ఎవరో మే 13న ప్రజలే తీర్చుతారని చెప్పారు. టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన జగన్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సమాజంలో అట్టడుగు వర్గాలకు అండగా నిలిచి వారి హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన మహానీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్, డా.బి.ఆర్.అంబేద్కర్ అని చెప్పారు. రాష్ట్రాన్ని నేడు పాలెగాళ్లు, పెత్తందారులు, దోపిడీదారులు ఏలుతున్నారని, జగన్మోహన్ రెడ్డి పదే పదే పెత్తందారులకు.. పేదలకు మధ్య పోటీ అని మాట్లాడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేసి ఇప్పుడు మీరే నన్ను కాపాడాలని కోరడం విడ్డూరం గా ఉందన్నారు. తల్లి వదిలేసింది, చెల్లి వెళ్ళిపోయింది... నా అనుకున్నావారంతా నన్ను దూరం పెట్టారు.. జాలి చూపాలని జగన్ చేస్తున్న వేడుకోలు ను మన్నించే స్థితిలో ప్రజలు లేరన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ లపై ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో జరగనన్ని దాడులు వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జరిగాయన్నారు. పెత్తందారున్ని కాను, పేదవాడినని చెప్పుకునే జగన్ తన పాలన లో 13 జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పై జరిపిన దాడులను ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. చిత్తూరు జిల్లా న్యాయమూర్తి గా ఉన్న రామకృష్ణ ను వైసీపీ అల్లరి మూకలు వేధిస్తేనే దిక్కు లేదు. ఇక సామాన్యులు, బలహీనవర్గ ప్రజల పరిస్థితి ఏమిటని,వైఎస్ రాజశేఖర్ రెడ్డి ను ముఖ్యమంత్రి చేసేందుకు అహర్నిశలు శ్రమించిన చిన్నాన్న వివేకా ను హత్య చేస్తే విచారణ జరపలేకపోయిన అసమర్థుడు వైఎస్ జగన్ అన్నారు. వైఎస్ వివేకా ను చంపింది ఎవరో, ఎందుకు చంపారో వివరంగా జగన్ చెల్లెళ్ళు వీధికెక్కి చెబుతుంటే జగన్ వర్గం తమకు సంబంధం లేదని బుకాయిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో సానుభూతి కోసం బాబాయ్ హత్యను జగన్ స్వార్థానికి వాడుకున్నారని, నారాసుర రక్త చరిత్ర అంటూ ఓ పత్రికలో కథనం వండి వార్చి, చంద్రబాబు పైకి ప్రజల దృష్టి మరల్చి మోసగించారన్నారు.ఆస్థుల కోసం, అధికారం కోసం, ఆధిపత్యం కోసం విచక్షణ మరిచి వివేకా ను అత్యంత దారుణంగా హత్య చేసి ఆ నేరం టిడిపి పైకి నెట్టేస్తారా అని చెప్పారు.పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని ఎన్నికల ముందు ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టి అధికారం లోకి వచ్చాక కేసు ను వెనక్కి తీసుకున్న అబద్దాలకోరు జగన్ అని ఆరోపించారు. సిగ్గులేని ఐపీఎస్ అధికారి క్రాంతి రామ్ రాణా, టిడిపి నేత గాంధీ కన్ను పోతే పొరపాటు గా కీ చైన్ గుచ్చుకుందని, జగన్ కు గులకరాయి తగిలితే హత్యా ప్రయత్నం అని మాట్లాడుతున్నారన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లను అసమర్థులుగా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వం దేనన్ని, సీఎం కు భద్రత ఇవ్వలేని దుస్థితి లో కమీషనర్ క్రాంతి రామ్ రాణా ఉన్నారన్నారు. దళితుడు డాక్టర్ సుధాకర్ ను నడిరొడ్డుపై హింసించిన మీరు పెత్తందారులు..డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి డోర్ డెలవరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు పెత్తందారుడని ఆరోపించారు. మైనార్టీ ఆడబిడ్డల ఆత్మహత్యలపై చర్చకు జగన్ సిద్దమా.. అక్కకి జరిగిన అన్యాయంపై ప్రశ్నించిన గౌడ కుటుంబానికి చెందిన విద్యార్థిని తగలబెట్టిన ఘటన పై వైసీపీ ప్రభుత్వం చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. ల్యాండ్, శాండ్,మైనింగ్, మద్యం మాఫియా కి, దోపిడీకి చిరునామాగా వైసీపీ ప్రభుత్వం మారిపోయిందని, రాష్ట్రాన్ని జిల్లాల వారీగా పంచుకుని తింటున్నారన్నారు . ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీల పథకాలను రద్దు చేసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని,విదేశీ విద్యా పథకం ను కోర్టు అదేశాల తరువాత అంబేద్కర్ పేరు మార్చి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం గా అమలు చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మైనార్టీ యువతకు దాదాపు రూ.201కోట్లు సాయం చేశాం. రూ.5 వేల కోట్లు మైనార్టీ నిధులను దారి మళ్లించారన్నారు . రంజాన్ తోఫా ఎందుకు రద్దు చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పగలరా అని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని ,అబ్దుల్ సలాం, మిస్బాలు ఆత్మహత్య చేసుకోవడానికి వైసీపీ ప్రభుత్వమే కారణమన్నారు. మాజీ మండలి ఛైర్మన్ షరీఫ్ అమరావతి బిల్లుకి మద్దతు ఇచ్చారని అవమానకరంగా మాట్లాడారన్నారు. మే 13న జరిగే ఎన్నికలు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు ఆత్మగౌరవ సమస్యగా మారాయని , రద్దయిన పథకాలు అమలు అవ్వాలంటే జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి ,ప్రసాద్ , భూలక్ష్మి , తిరుమల నాయుడు, మాతంగి కృష్ణ పాల్గొన్నారు.